# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్త విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేదీ : 07.12.2025 సమయం : 13.10

1. రేపు, ఎల్లుండి జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది.

2. రాష్ట్రంలో పాలించే ప్రభుత్వం మారినా.. పరిస్థితుల్లో ఏ మార్పు రాలేదని కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు

3. రాష్ట్రానికి అదనంగా 10 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయింపులు పెంచాలని ఫుడ్ కార్పొరేషన్ ఇండియాను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

4. ఇండిగో విమాన సర్వీసుల అంతరాయం ఇవాళ వరుసగా ఆరో రోజు కూడా కొనసాగుతోంది. దీంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇండిగో బాధ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

రైజింగ్ డే

రేపటి నుంచి రెండు రోజుల పాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 హైదరాబాద్ లో జరు గుతుంది. ఇందులో భాగంగా ఇంధనం , ఐటీ, ఆరోగ్య సంరక్షణ, స్టార్టప్‌లు వంటి కీలక రంగాలపై 27 సదస్సులకు ప్రపంచ నాయకులు , పరిశ్రమల అధిపతులు , నిపుణులు హాజరవుతారు. WHO, ప్రపంచ బ్యాంకు , ADB, UNICEF వంటి ప్రధాన సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని ప్రభుత్వం తెలిపింది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని రాష్ట్రం తన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ సమ్మిట్ లో విడుదల చేస్తుంది.

ఎన్ఎస్డీ

రేవంత్

భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమిట్ కోసం ఎక్కడా ఎలాంటి లోటు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నిన్న సాయంత్రం హెలికాప్టర్‌లో వచ్చిన ముఖ్యమంత్రి.. ఏరియల్ వ్యూ ద్వారా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రాంగణంలోకి వెళ్లి వేదికలు , ఇతర నిర్మాణ పనులన్నీ తనిఖీచేశారు. సమిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వివిధ సమావేశాల వేదికలు , వాటిపై

పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కోసం ఏర్పాటుచేసిన తెరలు , సీటింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు.

జీఎస్

బీజేపీ ధర్నా

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పరిస్థితుల్లో ఏ మార్పూ రాలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గులాబీ జెండా పోయి చేయిగుర్తు జెండా వచ్చిందే తప్ప.. పరిపాలనలో మార్పు రాలేదని , అవినీతిలో మార్పు రాలేదని, హామీలు విస్మరించడంలో మార్పు రాలేదని , చివరకు పార్టీ ఫిరాయింపుల్లో కూడా మార్పు రాలేదని మంత్రి విమర్శించారు. మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని , రెండు సంవత్సరాలు పూర్తయినా వాటిని నెరవేర్చడం లేదన్నారు. వీటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా , కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు.

బైట్ - కిషన్ రెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినా ఆరు గ్యారంటీలు సహా హామీలేవీ అమలు కాలేదంటూ భారతీయ జనతా పార్టీ ఈరోజు హైదరాబాద్ లో 'గల్లంతైన గ్యారంటీలు – నెరవేరని వాగ్దానాలు' పేరిట మహాధర్నా నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సహా పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

జీఎస్

ఎన్నికలు

రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశలో పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మూడో విడతలో 4వేల 158 గ్రామపంచాయతీల్లో సర్పంచి పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా... 27వేల 277 నామినేషన్లు దాఖలయ్యాయి. 36వేల 442 వార్డు స్థానాలకు గానూ , 89వేల 603 మంది నామినేషన్లు వేశారు. అయితే , రాష్ట్రవ్యాప్తంగా 11 సర్పంచి పదవులకు ఎవరూ నామినేషన్ వేయలేదు. అలాగే , 100 వార్డుసభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు.

జీఎస్

గోవా

గోవాలో నిన్న అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదంలో కనీసం 25 మంది మరణించారు, ఆరుగురు గాయపడ్డారు. మరణించిన వారిలో ఎక్కువ మంది నైట్‌క్లబ్ సిబ్బందితో పాటు , నలుగురు పర్యాటకులు ఉన్నారు. సిలిండర్ పేలుడు కారణంగా మంటలు చెలరేగాయని అనుమానిస్తున్నారు . ఉత్తర గోవాలో ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి రాధాక్రుష్ణన్ , ప్రధాన

మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు విచారం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుండి మృతుల బంధువులకు 2 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు.

ఎన్ఎస్డీ

విమానాశ్రయాలు

రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు , రోప్‌వేలకు మార్గం సుగమమైందని... వరంగల్ , ఆదిలాబాద్,    రామగుండంలలో కొత్త విమానాశ్రయాలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభమైందని ప్రభుత్వం పేర్కొంది. వచ్చే ఏడాది వరంగల్ విమానాశ్రయం నుంచి కార్గో సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047 నేపథ్యంలో రహదారులు-భవనాల శాఖ పరిధిలో రెండేళ్ల పురోగతిపై విడుదల చేసిన నివేదికలో ప్రభుత్వం పలు అంశాలను వివరించింది.

జీఎస్

భట్టి

తెలంగాణ భవి ష్యత్తు కోసం పెట్టుబడులు ఆకర్షించేందుకు గ్లోబల్ సమిట్‌ను నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ సమిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు వస్తున్నారని చెప్పారు.

సమ్మిట్ వివరాలను నిన్న ప్రజాభవన్‌లో ఆయన మీడియాకు వివరించారు. రేపు మధ్యాహ్నం ఒకటిన్నరకు సమిట్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో ఆవిష్కరించే డాక్యుమెంట్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ .. ఇప్పటికే ఒప్పందాలు చేసుకుంటామని చాలామంది ముందుకొస్తున్నారని , వారితో ఎంతవరకు వీలైతే అంతవరకు ఒప్పందాలు చేసుకుంటామని వివరించారు.

జీఎస్

పర్యవేక్షణ

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఈరోజు ఉదయం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేర్వేరుగా పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలోని సమ్మిట్ వేదిక సహా , పరిసరాలను కలియదిరుగుతూ మంత్రులు అధికారులకు పలు సూచనలు చేశారు.

జీఎస్

ఉత్తమ్

రాష్ట్రానికి అదనంగా 10 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయింపులు పెంచాలని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ)ను పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రంలో మరిన్ని

గోదాముల నిర్మాణం కోసం ప్రైవేట్ ఎంటర్ ప్రెన్యూర్ గ్యారంటీ(పీఈజీ) పథకాన్ని పునరుద్ధరించాలని ఎఫ్‌సీఐ సీఎండీ ఆషుతోష్ అగ్నిహోత్రిని కోరారు.

జీఎస్

ఇండిగో

ఇండిగో విమాన సర్వీసులకు వరుసగా ఆరోరోజు కూడా అంతరాయం కొనసాగుతోంది. ఈరోజు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన 54 విమానాలు , ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 61 విమానాలను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే , ఇండిగో సంక్షోభం దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. స్పైస్‌జెట్ విమాన సంస్థ దేశవ్యాప్తంగా వంద అదనపు విమానాలను అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే , తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. ముంబయి , ఢిల్లీ, పుణె, హౌరా నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. రైల్వేశాఖ 37 రైళ్లకు అదనపు కోచ్‌లు జోడించి నడుపుతోంది. శంషాబాద్ నుంచి పలు ప్రాంతాలకు జీఎంఆర్ సంస్థ, ఆర్టీసీ ఇతర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాయి.

జీఎస్

షోకాజ్

ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం , బాధ కలిగించిన భారీ విమాన అంతరాయాలపై 24 గంటల్లో వివరణ ఇవ్వాలంటూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) ఇండిగో CEO పీటర్ ఎల్బర్స్, మేనేజర్ ఇసిడ్రో షో-కాజ్ నోటీసులు జారీ చేసింది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిట్ ( FDTL) నిబంధనల ప్రకారం తగిన ఏర్పాట్లు చేయడంలో ఎయిర్‌లైన్ విఫలమవడమే ఈ గందరగోళానికి కారణమని రెగ్యులేటర్ పేర్కొంది.

ఎన్ఎస్డీ

స్వేచ్ఛ

గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియో గించుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి పే ర్కొన్నారు. ఆయా గ్రామాలలోని ప్రధాన వీధులగుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..

బైట్ - నాగేంద్రచారి

Ptc సిరిసిల్ల

డే

ఈరోజు అంతర్జాతీయ పౌరవిమానయాన దినోత్సవం జరుపుకుంటున్నారు, దీనిని అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ( ICAO) స్థాపించిన రోజుకు గుర్తుగా 1996లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈరోజును ప్రకటించింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన , దేశాల మధ్య అనుసంధానంలో విమానయానం ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి , సామాజిక అభివృద్ధిలో పౌర విమానయానం పాత్రపై అవగాహన పెంచేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు . "సురక్షిత ఆకాశాలు. స్థిరమైన భవిష్యత్తు" అనేది ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఉంది.

జీఎస్

రుణాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ –సెప్టెంబర్ మధ్య విడుదల చేసిన రుణాల వివరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు 3వేల 899 కోట్ల లక్ష్యానికి గాను 2వేల 138 కోట్లు రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు.

భద్రాద్రి కొత్తగూడెం